# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 40 | సోమవారం 10-02-2025 | పేజీలు : 12 | వెల-6


## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్..

### 31 మంది మావోయిస్టులు మృతి

ఎదురుకాల్పుల్లో ఇద్దరు జవాన్లు దుర్మరణం..మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

వైద్య సహాయం కోసం హెలికాప్టర్ రాక

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం . బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ సమీపంలో ఘటన ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు

తప్పించుకున్న నక్సల్స్ కోసం పెద్ద ఎత్తున సెర్చింగ్

2లో

చత్తీస్గఢ్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు





## అదుపుతప్పి మిర్చి ట్రాక్టర్ బోల్తా నలుగురు మహిళా కూలీలు మృతి

పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు ఘటన స్థలాన్ని పరిశీలించారు

నరసరావుపేట చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 **పల్లె వెలుగు** సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పా ళ్ళ మండలం బోల్లవరం పరిధిలోని మాదల మేజర్ కాలువ కట్టపై ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మహిళ కూలీలు మృతి చెందారు . మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ముప్పాల మండ లంలోని చాగంటి వారి పాలెం గ్రామానికి చెందిన మహిళ కూలీలు మిరప కోతలకు వెళ్లి తిరిగి గ్రామానికి వెళు _ండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది ట్రాక్టర్ బోల్తాపడడంతో మధిరసామ్రాజ్యం( 50 )సంవత్సరాలు మధిర గంగమ్మ( 55) చక్కెర మాధవి( 30 )తేనేపల్లి పద్మావతి (45) అక్కడికక్కడే మృతి చెందారు.





2లో

## పల్నాడులో ట్రాక్టర్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం

అమరావతి : చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు పల్నాడు జిల్లా, ముప్పాళ్లలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్గ్రారేతి వ్యక్తం చేశారు. బొల్లవరం నుంచి కూలీలతో చాగంటివారిపాలెం వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి గంగమ్మ, సామ్రాజ్యం, మాధవి, పద్మ అనే నలుగురు మహిళలు మృత్యువాత పడటంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే సమయంలో ఇటువంటి దురెటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు..





దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోంది. ప్రత్యేకంగా బీజేపీయేతర రాష్ట్రాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ మోదీ ఎజెండా. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది తీవ్రంగా నష్టపోతుంది. కుటుంబ నియంత్రణ పాటించిన కారణంగా మన పార్లమెంటు స్థానాలు తగ్గుతాయి. రాజ్యాంగ పరంగా రావాల్సిన హక్కుల కోసం మనమంతా పోరాడాలి. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాలు ఒక్కటవ్వాలి. క్రెమంతమైన కేరళ రాష్ట్రం కలిసి రావాలి.
- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## దక్షిణాది ఏకం కావాలె

### మన రాష్ట్రాలపై వివక్ష చూపుతున్న మోదీ

### రాజ్యాంగ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

డీలిమిటేషన్ తో దక్షిణాదికి నష్టం

అదే ప్రధాన మంత్రి మోదీ ఎజెండా

జనాభా నియంత్రణ పాటించడం వల్ల మనం ఎంపీ స్థానాలు కోల్పోతున్నం

దక్షిణాది గళం విప్పాల్సిన టైం వచ్చింది

మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తిరువనంతపురం

మోదీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, రాజ్యాంగ బద్ధంగా మనకు రావాల్సిన హక్కులు సాధించుకునేందుకు పోరాడుదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వన్ నేషన్..వన్ ఎలక్షన్..డీ లిమిటేషన్ ఇదీ మోదీ ఎజెండాతో మోదీ ముందుకు సాగుతున్నారని అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని చెప్పారు. పార్లమెంటు స్థానాలు తగ్గుతాయని అన్నారు. కేరళలో ఆదివారం జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు.

## తలకు మించిన కాలేజీల భారం !

వైద్య కళాశాలల కోసం కూడా జగన్ సర్కారు అప్పులే అప్పులు

అయినా ముందుకు సాగని నిర్మాణాలు

కాంట్రాక్టు సంస్థలకు 674 కోట్ల బాకీ

వాటిని ఇప్పుడు కడుతున్న కూటమి

విడతల వారీగా నిధులు విడుదల

తాజాగా రూ.285 కోట్లకు ఉత్తర్వులు

మరోవైపు ఫేజ్-2 కాలేజీల సమస్య

పెండింగులో 20 శాతం నిర్మాణాలు

వీజీఎఫ్‌పై ప్రైవేటు మొగ్గు అంతంతే

2లో



## 1. కోటి 70 లక్షలతో ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు



నెల్లూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఆత్మకూరులో జడ్పీ నిధులతో 1 కోటి 70 లక్షల రూపాయల నిధులతో ,ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న లి రాష్ట్ర మంత్రులు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రిసవిత రహదారులు, భవనముల శాఖ మంత్రి బిసి జనార్ధ న్ రెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నస్యం మహ్మద్ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ ,పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## దొంగలు బాబోయ్.. దొంగలు !



రాష్ట్రంలో ఉత్తరాది ముఠాలహల్‌చల్

పక్కాగా రెక్కీ నిర్వహించి వరుస దొంగతనాలు

దొంగ సొత్తును పంచుకొని సొంతూళ్లకు పరార్

ఏలూరు, పల్నాడు, అనంత, తిరుపతిలో భారీ చోరీలు

యూపీ, రాజస్థాన్ వెళ్లి ఏలూరు పోలీసుల సోదాలు

అక్కడ అష్టకష్టాలు పడి నలుగురు నిందితుల అరెస్టు

మధ్యప్రదేశ్ గ్రామాల్లో జల్లెడ పట్టిన అనంత పోలీసులు

ధార్ ముఠాలో ముగ్గురు కీలక సభ్యులు అదుపులోకి

దొంగల వేటలో పల్నాడు, తిరుపతి పోలీసులు బిజీబిజీ

2లో

రాష్ట్రంలో దొంగలు పడ్డారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చి మరీ ఇక్కడ ఇళ్లలో దూరి బంగారం, నగదు దోచుకెళ్లిపోతున్నారు.. ధార్, బచాడే, భూరియా, చంబా, పార్థ్ గ్యాంగ్‌లు వరుస దొంగతనాలతో పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏలూరు, పల్నాడు, అనంతపురం, తిరుపతి.. ఇలా మూడు వారాల్లో నాలుగు భారీ దొంగతనాలు జరిగాయి. దొంగల కోసం యూపీ, రాజస్థాన్ వరకూ వెళ్లి గాలించిన ఏలూరు పోలీసులు రెండు వారాల పాటు అష్టకష్టాలు పడి బంగారం, వెండి రికవరీ చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించిన అనంతపురం పోలీసులు దేశంలోనే పేరు మోసిన ధార్ (మధ్యప్రదేశ్) గ్యాంగ్ గుట్టు రట్టు చేశారు. పెద్దమొత్తంలో బంగా రు, వజ్రాల ఆభరణాలు, లక్షలాది రూపాయల నగదు రికవరీ చేశారు. ఇదే బాటలో పల్నాడు, తిరుపతి పోలీసులు కూడా ఉత్తరాది రాష్ట్రాల్లో దొంగల కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది.

**ఏలూరులో పండుగ వేళ భారీ దోపిడీ** సంక్రాంతి పండుగ సమయంలో ఏలూరులోని ఒక బంగారం దుకాణం నుంచి భారీగా నగలు, వెం డి వస్తువులు దోచుకుని నలు గురు దొంగల గ్యాంగ్ పరారైంది. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీ ఆధారం గా వారంతా విజయవాడలో రైలెక్కినట్లు గుర్తించా రు. వారికోసం నాలుగు ప్రత్యేక బృందాలు యూపీకి, అక్కడినుంచి రాజస్థాన్‌కు వెళ్లి గాలింపు చేపట్టారు. కుల్దీప్ శర్మ, మనోజ్ కుమార్ ను యూపీలో, మహేందర్‌సింగ్, రాజేశ్ కుష్వాను రాజస్థాన్‌లో అదు పులోకి తీసుకొని ఏలూరు తీసుకొచ్చా రు. మొత్తం రూ.73లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు రికవరీచేసి, నిందితులను జైలుకు పంపారు.

## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



ఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు మణిపూర్ సీఎం బీరెన్ సింగ్.. తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాకు ఆయన అందజేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో శనివారం సీఎం బీరెన్ సింగ్ సమావేశమయ్యారు. అనంతరం బీరెన్ సింగ్ ఈ నిర?యం తీసుకున్నారు. కొంత కాలంగా మణిపూర్‌లో అల్లర్లు జరుగుతోన్నాయి. దీంతో సీఎం బీరెన్ సింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. 2023, మే మాసంలో ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణిపూర్‌లో రెండు తెగలు.. మైతేయి, కూకీ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో దాదాపు 300 మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. లక్షలాది మంది ప్రాణ భయంతో ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆ నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులు పూర్తిగా క్షీణించాయి. అలాంటి వేళ ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీరెన్ సింగ్ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు సైతం వెల్లువెత్తాయి. ప్రభుత్వానికి పలు పార్టీలు తమ మద్దతును ఉపసంహరిం చుకొన్నాయి. అయినా మణిపూర్‌లో బీజేపీకి ఎమ్మెల్యేల సంఖ్య బలం బాగానే ఉంది. దీంతో ఆ పార్టీ అధికారంలో కొనసాగుతోంది. అయితే ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను మార్చాలంటూ ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే న్యూఢిల్లీలోని అగ్రనాయకత్వానికి వరుస లేఖలు సంధించారు. అదీకాక.. బీరెన్ సింగ్‌పై సోమవారం అసెంబ్లీలో అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధమైంది. అలాంటి వేళ.. బీరెన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.



## దేశంలోనే తొలి కృత్రిమ మేధ రోబోటిక్ గిడ్డంగి!

బందరు పోర్టు సమీపంలో

రూ.25 కోట్లతో నిర్మాణం

హమాలీలతో పనిలేదు..

తూకంలో తేడాలకూ చెక్

మానవ రహితంగా రోబోటిక్ సేవల వినియోగం

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ప్రతిపాదన

వివరాలు 2లో



# తలకు మించిన 'కాలేజీల' భారం!

రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు విషయంలో వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దడానికి.. చేసిన అప్పులు తీర్చడానికి కూటమి ప్రభుత్వం ప్రయాస పడుతోంది. రూ.8,480 కోట్ల అంచనాలతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వం అప్పట్లో శ్రీకారం చుట్టింది. దీనిలో రూ.4,948 కోట్లు రుణాలు తీసుకుంది. అయితే, వైసీపీ ప్రభుత్వం నిర్దేశించిన నిర్మాణ వ్యయంలో సుమారు 25% అంటే రూ.2125 కోట్ల విలువైన పనులు పూర్తి చేసింది. మూడేళ్ల వ్యవధిలో కనీసం 50 శాతం నిర్మాణ పనులు కూడా పూర్తి చేయకుండా కాలయాపన చేసింది. పైగా.. వైసీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి రూ.674 కోట్ల విలువైన పనులకు సంబంధించిన బకాయిలను కూటమి ప్రభుత్వంపై మోపింది. ఈ బకాయిలను కాంట్రాక్ట్ సంస్థలకు కూటమి ప్రభుత్వం విడతల వారీగా చెల్లిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం రూ.285 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేసింది. కొన్నాళ్ల కిందట కూడా దాదాపు రూ.110 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేసింది. ఇదిలావుంటే, జగన్ ప్రభుత్వం చేసిన 25 శాతం పనుల విలువ దాదాపు రూ.2,125 కోట్లు ఉంటే దీనిలో రూ.1,451 కోట్లు మాత్రమే కాంట్రాక్ట్ సంస్థకు చెల్లించింది. దీంతో మిగిలిన సొమ్ము రూ.674 కోట్లను కూటమి ప్రభుత్వం కాంట్రాక్ట్ సంస్థకు చెల్లించాల్సి వచ్చింది. మరోవైపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలు కొనసాగించా లంటే మరో రూ.3,532 కోట్లు కేటాయించాలి. ఇవి కాకుండా ఇప్పటికే వివిధ మార్గాల ద్వారా వైసీపీ ప్రభుత్వం తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించాలి. తిరిగి ఆ రుణాలను కూడా ప్రభుత్వం విడతల వారీగా చెల్లించాలి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో కొత్త కాలేజీల నిర్మాణాలకు రూ.3532 కోట్ల నిధులు కేటాయించే పరిస్థితి లేదు. దీంతో 'సేఫ్ క్లోజర్' అనే విధానం ద్వారా దాదాపు 10 కాలేజీల నిర్మాణాన్ని నిలుపుదల చేసింది.

**పూర్తికాని వైనం** జగన్ ప్రభుత్వం ఫేజ్-1 కింద విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు చేపట్టింది. ఎన్నికలకు ముందు హడావుడిగా ఫేజ్-2 కింద పాడేరు, మర్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోని కాలేజీల్లో అడ్మిషన్లు చేపట్టాలని ప్రయత్నాలు చేసింది. కానీ, భవన నిర్మాణాలు పూర్తి కాక, ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాలు కొరత వల్ల నేషనల్ మెడికల్ కౌన్సిల్ అడ్మిషన్లకు అనుమతి నిరాకరించింది. పాడేరు మెడికల్ కాలేజీని కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించడం తో ఆ కాలేజీలో మాత్రం 50 సీట్లలో అడ్మిషన్లకు అనుమతిచ్చింది. మిగిలిన ఏడు కాలేజీల్లో(పార్వతీపురం, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాప ట్ల, పెనుగొండ, పిడుగురాళ్ల) కనీసం పనులు కూ డా ప్రారంభించలేదు. ఇలాంటి తరుణంలో అడ్మిషన్లు జరుగుతున్న 6 కాలేజీలు(విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, పాడేరు) మినహా మిగిలిన 11 కాలేజీల నిర్వహణ సాధ్యం కాదన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

**వీజీఎఫ్ ఊసే లేదు!** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ద ృష్టిలో పెట్టుకుని మిగిలి న 10 మెడికల్ కాలేజీల కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిల్లో ప్రభుత్వం లేదు. కాబట్టి వయబులిటీ గ్యాప్ ఫండ్స్(వీజీఎఫ్) కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో ప్రైవేటు సంస్థలకు ఈ కాలేజీలకు అప్పగించాలని ప్రభుత్వం నిర?యించిం ది. కానీ, ఈ వీజీఎఫ్ ద్వారా కాలేజీల నిర్మాణం సా? ధ్యం అవుతుందా? ప్రైవేటు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వీజీఎఫ్ కింద 40 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. 35 శా తం రాష్ట్ర ప్రభుత్వం.. 25 శాతం ప్రైవేటు సంస్థ పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఇది కేవలం కాలేజీ నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పనకు మాత్రమే. ఇది కాకుండా కాలేజీ నిర్వహణ కోసం ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలి. అది కూడా ప్రతి ఏటా దాదాపు రూ.100 కోట్ల వరకు ఖర్చవుతుంది. ఈ స్థాయిలో పెట్టుబడి పెట్టేందుకు ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తాయా అంటే చెప్పలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వం తొలుత వీజీఎఫ్ ద్వారా కాలేజీలు పూర్తి చేస్తామని చెప్పింది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో అది సాధ్యం కాదని భావిస్తున్నారు.

**నిపుణుల మాట ఇదీ..!** ఫేజ్-2లో చేపట్టిన కాలేజీలకు సంబంధించి 80 శాతం నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.

అయితే, ఫ్యాకల్టీ కొరతతో ఈ ఏడాది ఆయా కాలేజీల్లో అడ్మిషన్లు నిలిచిపోయాయి. అయితే, ఆయా కాలేజీలను పూర్తి చేసి వచ్చే ఏడాది అడ్మిషన్లు కల్పించడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేదంటే ఈ కాలేజీల కోసం ఖర్చు చేసిన రూ.1200 కోట్లు వ ృథా అవుతాయని అంటున్నారు. వంద సీట్లు కాకపోయినా కనీసం 50 సీట్లతో అయినా వాటిని ప్రారంభించాలని సూచిస్తున్నారు.

# బడులను ముంచిన జగన్ మామ

**ఐదేళ్ల పాలనలో సర్కారీ స్కూళ్లు నిర్వీర్యం!**

**ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వెళ్లిపోయిన 5 లక్షల మంది విద్యార్థులు**

**సాధ్యంకాని సంస్కరణలతో అస్తవ్యస్తం.. ప్రైవేటుకు మేలు చేసేలా తరగతుల విలీనం**

**ఊరి బడిని దూరం చేసి లేనిపోని గొప్పలు.. బలవంతంగా ఇంగ్లిష్ మీడియం రుద్దుడు**

**టోఫెల్, ఐబీ అంటూ విద్యార్థులపై ప్రయోగాలు.. ఇప్పటికీ గత ప్రభుత్వ చర్యల ప్రభావం**

సాధారణంగా ఏ ప్రభుత్వమైనా పేదలు చదువుకునే సర్కారీ పాఠశాలలను అభివ ృద్ధి చేయాలని ప్రయత్నిస్తుంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బడులకు మెరుగులు దిద్దేలా పథకాలు అమలు చేస్తుంది. కానీ పిల్లలకు మేనమామనంటూ చెప్పుకొన్న జగన్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని ప్రగలాలు పలికిన జగన్ సర్కారు.. బడుల రూపురేఖల సంగతి అటుంచితే గత ఐదేళ్లలో లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేసింది. అప్పటి వరకు ప్రైవేటు బడులకు పిల్లల్ని పంపాలనే ఆలోచన తల్లిదండ్రులకు లేకపోయినా, బలవంతంగా ప్రైవేటు బాట పట్టేలా వారి ఆలోచనను మార్చేసింది. ప్రభుత్వ బడుల్లో చదివితే కష్టం అనే పరిస్థితి తీసుకొచ్చింది. విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లకు క్యూ కట్టేలా చేసింది. చివరికి ప్రైవేటు పాఠశాలలకు లబ్ధి చేకూర్చింది. మధ్యలో కొవిడ్ సమయంలో ప్రభుత్వ బడుల్లో భారీగా విద్యార్థులు పెరిగినా.. వారిని అక్కడే కొనసాగించడంలోనూ గత ప్రభుత్వం విఫలమైంది. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ బడులు అంటే భయపడే పరిస్థితి కనిపిస్తోంది.

**తొలి నుంచీ ప్రయోగాలే** జగన్ ప్రభుత్వం పాఠశాల విద్యను ప్రయోగశాలగా మార్చేసింది. అప్పటి ప్రభుత్వ పెద్దలకు ఏం అనిపిస్తే అది అమలు చేసి బడులను భ్రష్టు పట్టించారు. అధికారంలోకి రాగానే ఇంగ్లిష్ మీడియం పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని రద్దు చేశారు. దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ వెంటనే కొవిడ్ రావడంతో ప్రైవేటు బడుల విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. కానీ ఆ తర్వాత తీసుకొచ్చిన జీవో 117 ప్రాథమిక విద్యను తీవ్రంగా దెబ్బతీసింది. గ్రామాల్లోని అనేక బడులు మూత పడేందుకు కారణమైంది. జగన్ ప్రభుత్వం తరగతులను విలీనం చేసి ప్రాథమిక విద్యను తీవ్రస్థాయిలో దెబ్బతీసింది. 4,250 పాఠశాలల్లోని 3 నుంచి 5 తరగతులను సమీపంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించింది. ఈ ఒక్క దెబ్బతో విద్యార్థులు మరో ప్రభుత్వ బడికి కాకుండా సమీపంలోని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. అలాగే జీవో 117 ప్రకారం బోధనను రెండుగా వర్గీకరించింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రాథమికోన్నత పాఠశాలలపై ప్రయోగం చేసింది. విద్యార్థుల సంఖ్య 92 లేని ప్రాథమికోన్నత పాఠశాలల్లో మొత్తం సెకండరీ గ్రేడ్ టీచర్లను కేటాయించింది. 92 కంటే ఎక్కువ ఉంటే అక్కడ మొత్తం స్కూల్ అసిస్టెంట్లను ఇచ్చింది. అంటే.. సంఖ్యపై అక్కడి విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడేలా చేసింది. వాస్తవానికి 6వ తరగతి నుంచి స్కూల్ అసిస్టెంట్లతో బోధన జరుగుతుంది. కానీ 3 నుంచే స్కూల్ అసిస్టెంట్లతో బోధన అంటూ ప్రకటించి, విద్యార్థుల సంఖ్యతో ముడిపెట్టి 6 నుంచి 8 తరగతులకు కూడా సబ్జెక్టు టీచర్లను లేకుండా చేసింది. దీంతో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో రెండు రకాల విద్యా బోధనలు అమల్లోకి వచ్చాయి.

**సంస్కరణల పేరిట గందరగోళం** రెండేళ్లలో 45 వేల ప్రభుత్వ పాఠశాలలను సీబీఎసఈ సిలబస్‌లోకి మార్చేస్తామని ప్రకటించిన జగన్.. ఐదేళ్లలో వెయ్యి పాఠశాలలను మాత్రమే మార్చగలిగారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు అసలు ఎక్కడుందో తెలియని ఇంటర్నేషనల్ బాకలారియేట్(ఐబీ)ని తెరపైకి తెచ్చారు. ఇక మొత్తం ఐబీ సిలబస్ అంటూ కొంతకాలం ఊదరగొట్టారు. తీరా చూస్తే ఐబీ సిలబస్ దేశం మొత్తంలో వెయ్యి పాఠశాలల్లో కూడా లేదు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఒక్కో తరగతిని ఐబీలోకి మారుస్తూ, 2035 నాటికి ఐబీ సిలబస్‌లో టెన్త్ పరీక్షలు జరుగుతాయంటూ ఐబీతో ఒప్పందం కూడా చేసుకున్నారు. మరోవైపు ఉన్నత విద్య అనంతరం విదేశాలకు వెళ్లేవారికి అవసరమైన టోఫెల్‌ను పాఠశాలల్లో ప్రారంభించారు. ఇంగ్లిష్ టీచర్లు బోధించాల్సిన టోఫెల్‌ను సైన్స్, సోషల్ టీచర్లు బోధించేలా అస్తవ్యస్త విధానాలు అమలు చేశారు. దీంతో అసలు ప్రభుత్వ పాఠశాలు ఏ దిశలో వెళ్తున్నాయనే ఆందోళన మొదలైంది. ఫలితంగా ప్రభుత్వ బడుల నుంచి తమ పిల్లలను తల్లిదండ్రులు క్రమంగా ప్రైవేటుకు పంపారు.



**కరోనా సమయంలో పెరిగినా...** గత తెలుగుదేశం ప్రభుత్వంలో చివరి విద్యా సంవత్సరం 2018-19లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 39,29,019 మంది విద్యార్థులుంటే, 2024-25 విద్యా సంవత్సరం నాటికి ఆ సంఖ్య 34,50,423కు పడిపోయింది. అంటే.. వైసీపీ హయాంలో 4,78,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోయారు. కరోనా కాలంలో లాక్‌డౌన్‌లు, వైరస్ ప్రభావం వల్ల ఫీజులు వ ృథా చేసుకోవడం ఎందుకనే ఆలోచనతో తల్లిదండ్రులు లక్షల మంది విద్యార్థులను ప్రైవేటు బడులు మాన్పించి, ప్రభుత్వ బడుల్లో చేర్పించారు. దీంతో 2020-21లో విద్యార్థుల సంఖ్య 43,42,874కు పెరిగింది. ఆ తర్వాత 2021-22లో ఆ సంఖ్య 44,29,569కు చేరింది. కానీ కొవిడ్ తగ్గిన వెంటనే ప్రైవేటు నుంచి వచ్చిన విద్యార్థులంతా వెనుదిరిగారు. దీంతో విద్యార్థుల సంఖ్య 2022-23లో 39,95,992కు, 2023-24లో 35,69,506కు పడిపోయింది. గతంలో ప్రభుత్వ బడుల్లో ఉన్న విద్యార్థులు కూడా భారీగా ప్రైవేటు బాట పట్టారు.

**ప్రైవేటుతో సమాన స్థాయికి..** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు చదివేవారు. రెండింటి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండేది. కానీ జగన్ ప్రభుత్వంలో క్రమంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో ప్రైవేటు బడులు బలోపేతం అవుతూ వచ్చాయి. ఈ క్రమంలో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్యను పరిశీలిస్తే ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో దాదాపుగా సమాన స్థాయికి వచ్చారు. ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్, సంక్షేమ, ఎయిడెడ్ అన్ని రకాల ప్రభుత్వ మేనేజ్‌మెంట్లలో కలిపి ప్రస్తుతం 34,50,423 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో 33,99,832 మంది ఉన్నారు. 50 వేలమంది మాత్రమే ప్రభుత్వ బడుల్లో ఎక్కువగా ఉన్నారు. గతంలో ఈ వ్యత్యాసం ఏడెనిమిది లక్షలు ఉండేది. కానీ టీచర్లు మాత్రం ప్రభుత్వం స్కూళ్లలో 1,84,860 మంది ఉంటే, ప్రైవేటు పాఠశాలల్లో 1,24,827 మంది మాత్రమే ఉన్నారు. ప్రైవేటు స్కూళ్లలో 60 వేలమంది టీచర్లు తక్కువగా ఉన్నా తల్లిదండ్రులు అటు వైపే మొగ్గు చూపుతున్నారు.

# రక్ ను ఢీ కొట్టి మంటల్లో చిక్కుకున్న బస్సు.. మెక్సికోలో 41 మంది సజీవ దహనం

దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం సంభవించింది. వేగంగా వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ తో పాటు బస్సులోని ప్రయాణికులు మొత్తం 41 మంది చనిపోయారు. ప్రమాద సమయంలో డ్రైవర్ సహా బస్సులో 48 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. బస్సులో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఎనిమిది మంది మాత్రం తీవ్ర గాయాలతో బయట పడ్డారు. దక్షిణ మెక్సికోలోని టబాస్కో రాష్ట్రంలో జరిగిందీ ఘోర ప్రమాదం. స్థానికుల సమాచారంతో ప్రమాద స్థలానికి చేరుకున్న ఎమర్జెన్సీ టీమ్.. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించింది. బస్సులో 18 మంది ప్రయాణికులకు సంబంధించిన అవశేషాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.




## మనవడి చేతిలో పారిశ్రామికవేత్త జనార్ధనరావు దారుణ హత్య.. తల్లి చూస్తుండగానే 73 సార్లు పొడిచి చంపిన వైనం!

ప్రముఖ పారిశ్రామికవేత్త, వెల్జాన్ గ్రూప్ సంస్థల అధినేత వెలమాటి చంద్రశేఖర జనార్దనరావు (86) దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్, సోమాజీగూడలోని తన నివాసంలో సొంత మనవడే ఆయనను అత్యంత పాశవికంగా 73సార్లు పొడిచి చంపాడు. పోలీసుల కథనం ప్రకారం.. జనార్దనరావుది ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు. కొంతకాలంగా ఆయన సోమాజీగూడలో ఉంటున్నారు. తన పెద్ద కుమార్తె కుమారుడైన శ్రీక ృష?ను ఇటీవల వెల్జాన్ కంపెనీకి డైరెక్టర్‌గా నియమించారు. మరో కుమార్తె సరోజినీదేవి కుమారుడైన కిలారు కీర్తితేజ (29) పేరిట రూ. 4 కోట్ల షేర్లను బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఆస్తుల కోసం కొన్ని రోజులుగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. సరోజినీదేవి గురువారం రాత్రి కుమారుడు కీర్తితేజతో కలిసి తండ్రిని కలిసేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఆస్తి పంపకాల విషయంలో తాతతో కీర్తితేజ గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య వాడివేడిగా వాగ్వివాదం జరిగింది.

తండ్రికి టీ తెచ్చేందుకు సరోజినీదేవి ఇంట్లోకి వెళ్లగా, ఇదే అదునుగా భావించిన కీర్తితేజ వెంట తెచ్చుకున్న కత్తితో తాత జనార్దన్‌పై దాడిచేశాడు. తండ్రి అరుపులు విని వచ్చిన తల్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆమెపైనా దాడిచేసి నాలుగు చోట్ల పొడిచాడు. అక్కడే ఉన్న కాపలాదారు అడ్డుకునేందుకు ప్రయత్నించగా రావొద్దని హెచ్చరించాడు. అత్యంత కిరాతకంగా 73 సార్లు కత్తితో పొడవడంతో జనార్దనరావు అక్కడికక్కడే మ ృతి చెందారు. అనంతరం అక్కడి నుంచి కీర్తితేజ పరారయ్యాడు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు నిన్న పంజాగుట్టలో నిందితుడు కీర్తితేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కుమారుడి దాడిలో గాయపడిన సరోజినీదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిందితుడు కీర్తితేజ డ్రగ్స్‌కు బానిసైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, జనార్దనరావు గతంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 40 కోట్లు, తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 40 కోట్లు విరాళం ఇచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్..

## 31 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు, ఆపరేషన్ కగార్ బ ృందాల మధ్య ఆదివారం ఉదయం నుంచి జరుగుతున్న భీకర ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు చనిపోయారు. మరో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇక మావోయిస్టులూ పెద్ద సంఖ్య గాయపడి తప్పించుకున్నట్టు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హెలీకాప్టర్ ద్వారా తరలించి ట్రీట్‌మెంట్ అందించనున్నట్టు అధికారులు తెలిపారు.

**మావోయిస్టుల భేటీపై సమాచారంతో..** పశ్చిమ బస్తర్ డివిజన్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భేటీ జరుగుతున్నట్టు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ సమీపంలో కూంబింగ్ దళాలను పసిగట్టిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. భద్రతా సిబ్బంది కూడా ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తొలుత 12 మంది మావోయిస్టులు నేలకొరిగారు. నలుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు మరణించారు. జగదల్‌పూర్ నుంచి రప్పించిన ఎంఐ 17 హెలికాప్టర్‌లో చావు బతుకుల్లోని సైనికులను తరలించారు. ఇక బస్తర్ రేంజ్‌లో భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టుల కోసం వేటాడుతున్నాయి. మరో వైపు ఎదురు కాల్పుల మోతతో దండకారణ్యం దద్దరిల్లిపోతోంది.

**మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ.. రెండు నెలల్లోనే 61 మంది మ ృతి..** కొత్త ఏడాదిలో మావోయిస్టుల ఏరివేత చురుగ్గా సాగుతోందని అధికారులు చెబుతున్నారు. జనవరి 5వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్, అదే నెల 12న జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఇక జనవరి 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు చనిపోయారు. జనవరి 21న జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది హతమయ్యారు. జనవరి 29న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు చనిపోయారు. ఫిబ్రవరి 2న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు ప్రాణాలు వదిలారు. తాజా ఎదురు కాల్పుల్లో 12 మంది మ ృతి చెందారు. మ ృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఈ ఎన్‌కౌంటర్‌తో కలిపి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 61మంది మావోయిస్టులు హతమయ్యారని గణాంకాలు చెబుతున్నాయి.

## అదుపుతప్పి మిర్చి ట్రాక్టర్ బోల్తా నలుగురు మహిళా కూలీలు మృతి



గాయపడిన వారిని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఘటన స్థలాన్ని పరిశీలించారు . గ్రామానికి చెందిన మహిళలు నలుగురు ప్రమాదంలో మ ృతి చెందడం పట్ల బంధువులు రోదనలతో ఆ ప్రాంతమంతా మిన్నంటాయి

## దొంగలు బాబోయ్.. దొంగలు!

**పల్నాడులో మూడుచోట్ల చోరీలు** పల్నాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లో సంక్రాంతి వేళ దొంగలు చోరీలకు పాల్పడ్డారు. రాజస్థాన్ నుంచి వచ్చిన వీరు ముందుగా విజయవాడ, గుంటూరులో బైకులు దొంగతనం చేశారు. వాటిపై పల్నాడు వెళ్లి అక్కడ ఇళ్లు దోచేశారు. అనంతరం అవే వాహనాలపై మరో ప్రాంతానికి చేరుకుని అక్కడి నుంచి రైలెక్కి పారిపోయారు. వీరి కోసం ఇప్పుడు పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

**అనంతలో ధార్ గ్యాంగ్ కలకలం** అనంతపురం శ్రీనగర్ కాలనీలోని మూడు విల్లాల్లోకి చొరబడిన ధార్ గ్యాంగ్ గత నెలలో పెద్దమొత్తంలో నగదు, భారీగా బంగారు, వజ్రాభరణాలు అపహరించారు. దొంగల వేలిముద్రలు సేకరించిన అనంతపురం పోలీసులు మధ్యప్రదేశ్‌కు వెళ్లి మారుమూల గ్రామాల్లో జల్లెడ పట్టి మరీ ఈ గ్యాంగ్‌లో కీలకమైన ముగ్గురిని ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ముఠా నాయకుడు నారూ పచావర్‌తో పాటు సభ్యులు సావన్, సునీల్‌ను జైలుకు తరలించారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

**తిరుచానూరులో భారీగా బంగారం దోపిడీ** ఈ నెల మొదటివారంలో తిరుచానూరులోని సీవీఆర్ విల్లాల్లోకి దొంగలు చొరబడ్డారు. ముందుగా విల్లా నం.81లో కిలో బంగారం దోచుకెళ్లారు. తర్వాత పొరుగునే ఉన్న జగదీశ్ ఇంట్లోకి దూరి 480 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు దొంగల కోసం ప్రత్యేక బ ృందాలను రంగంలోకి దించారు. అలాగే విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని గోడౌన్ నుంచి రూ.2.52 కోట్ల విలువైన యాపిల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను దొంగిలించిన యూపీకి చెందిన ఆరుగురు నిందితులను బిహార్ సరిహద్దుల వద్ద పోలీసులు పట్టుకున్నారు.

**కార్డెన్ సెర్చ్ తప్పనిసరి** రాష్ట్రంలో వరుస దొంగతనాలపై పోలీస్ బాస్ హరీశ్ కుమార్ గుప్తా ద ృష్టి సారించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు నేరం చేసే ముందు రెక్కీ నిర్వహిస్తున్నాయని, ముఖ్యంగా జాతీయ రహదారుల పక్కన, ఖరీదైన విల్లాల్లో చోరీలకు పాల్పడుతున్నారని గుర్తించారు. ఇకపై ఇటువంటి ఘటనలు జరగకుండా కార్డెన్ సెర్చ్ తప్పనిసరి చేయాలని జిల్లా ఎస్పీలకు సూచించినట్లు తెలిసింది.

## దేశంలోనే తొలి కృత్రిమ మేధ రోబోటిక్ గిడ్డంగి!

మానవ రహిత, ఆధునిక సాంకేతిక, అధునాతన సౌకర్యాలతో 10వేల టన్నుల సామర్థ్యం గల ఆటోమేటిక్ ఇంటిగ్రేటెడ్ గిడ్డంగి రాష్ట్రంలో ఏర్పాటు కానుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా పూర్తిగా క ృత్రిమ మేధతో ఈ రోబోటిక్ గ్రెయిన్ స్టోరేజ్ గిడ్డంగిని మచిలీపట్నం పోర్టు సమీపంలో నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అన్నపూర?-ఏపీ పేరుతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ దీనిని ప్రతిపాదించింది. దీన్ని అల్ట్రా మోడరన్ టెక్నాలజీతో డిజైన్ చేశారు. బందరు పోర్టును ద ృష్టిలో ఉంచుకుని, పోర్టును ఆనుకుని ఉన్న మునిసిపల్ స్థలంలో పైలట్ ప్రాజెక్ట్‌గా దీనిని నిర్మించనున్నారు. దేశంలోనే క ృత్రిమ మేధతో మానవ రహిత సేవలు, అధునాతన సౌకర్యాలు, ఆధునిక సాంకేతికతతో నిర్మించే తొలి గిడ్డంగి ఇదే కానున్నది. సాధారణంగా 10వేల టన్నుల గిడ్డంగి నిర్మాణానికి రూ.15కోట్లు ఖర్చయితే.. ఈ గిడ్డంగి నిర్మాణానికి రూ.25 కోట్లు వ్యయం కానున్నది. హమాలీలతో పని లేకుండా.. ఆహార ధాన్యాల నిల్వ నష్టాలు, తూకంలో తేడాలు, దొంగతనాలు వంటివి జరగకుండా పౌరసరఫరాలు, ఎఫ్‌సీఐ, నాఫెడ్ సంస్థల కోసం దీనిని నిర్మించనున్నారు. ప్రస్తు త గిడ్డంగులకు చెల్లిస్తున్న అద్దె కన్నా 25% తక్కువ వ్యయంతో ఉత్పత్తులను ఇందులో నిల్వ చేసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సాంప్రదాయ గిడ్డంగుల్లో చదరపు మీటరు స్థలంలో 1.5 టన్నుల సరుకు నిల్వ చేస్తే.. ఈ గిడ్డంగిలో చదరపు మీటరులో 5 టన్నులు నిల్వ చేయవచ్చు. నిధులు మంజూరైతే త్వరలో నిర్మాణాన్ని చేపట్టనున్నారు



# జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలు

**-రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక**

**-నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది**

**-డాక్టర్ రవి కృష్ణ**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09. పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు ప్రముఖ ఎముకలు కీళ్ల నిపుణులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, టోర్నమెంట్ స్పాన్సరర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష? సాయి రోహిత్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టు కోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అంకిత భావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,నంద్యాల పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ పద్మనాభరెడ్డి, గవర్నమెంట్ డైరెక్టర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, కోశాధికారి నాగ శ్రీనిష్,నేషనల్ ఆర్బిటర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు జయంత్, శివుడు, ఓబులేసు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:లిపురుషుల విభాగంలో హర్షవర్ధ నాచారి,మణికుమార్ నిఖిలేష్, నీలేస్ వరస స్థానాలు సాధిం చగా,మహిళల విభాగంలో దీక్ష శ్రీ,శా లిని, సాయి అక్షర, ఉమా దేవి మొదటి నాలుగు స్థానా లలో విజేతలుగా నిలిచారు వివిధ అకాడమీలు, పాఠశాలల నుండి భాను తేజ రెడ్డి,హరిప్రియ, తనీష్,మోక్షజ్ఞ నాయక్, సుమంత్, విజయ్,హర్షిత్,లక్ష్మీ చైతన్య రెడ్డి విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పెంచడం...

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం.

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**గత వారం రోజుల నుండి జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు**

**డ్రంకన్ డ్రైవ్ కింద 316 కేసులు నమోదు చేసిన పోలీసులు.**

**ఓపెన్ డ్రింకింగ్ పై 659 కేసులు.**

**విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ?ంగా వాహనాల తనిఖీలు**





కర్నూలు పల్లె వెలుగు..... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ పెంచి ప్రజల్లో భద్రత భావం పెంపొందించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. గత వారం రోజులలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. గత వారం రోజుల లో రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వాహనచోదకుల పై ఎం. వి ఈ - చలాన్ కేసులు మొత్తం 2,966 నమోదు చేసి రూ. 6,96,770 ల జరిమానాలు నమోదు చేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 659 , డ్రంకన్ డ్రైవ్ కేసులు 316 నమోదు చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# శ్రీకృష్ణుడి గురించి భీష్ముడు



( మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి) భారతంలో శాంతిపర్వం, అనుశాసనిక పర్వం భీష్ముని మహావిజ్ఞానానికి నిలువెత్తు దర్పణాలు. అష్టవసువుల్లో ఒకరిగా, శౌర్యప్రతాపంలో అసమాన ప్రతిభ కలిగిన ఏకైక మహానుభావుడు, భీష్మాచార్యుడు కురువృద్ధుడు, అత్యంత శక్తివంతుడు, తెలివైనవాడు అయిన భీష్మాచార్యుడు మహాభారత యుద్ధంలో నేలకొరిగినప్పటికీ దక్షిణాయనంలో మరణించడం ఇష్టంలేక ఉత్తరాయణంకోసం వేచి ఉన్నాడు?. తన నిర్యాణానికి సమయం నిర?యించుకున్నాడు?. 58 రోజులు అంపశయ్యపై పవళించి ఉత్తరాయణ పుణ్య తిథి కోసం వేచిచూస్తోన్న భీష్ముని చూసేందుకు శ్రీకృష?డు వచ్చాడు. అందుకు అమితానందం పొందిన భీష్ముడు శ్రీమన్నారాయణుని వేయి నామాలతో కీర్తించాడు. అదే ఇంటింటా భక్తి ప్రపత్తులతో పారాయణం చేసే విష? సహస్రనామం. అనంతరకాలంలో రాజ్య పాలన చేయవలసి ఉన్న ధర్మరాజును ఉద్దేశించి రాజనీతి అంశాలను బోధించాడు?. ధర్మరాజు అడిగిన ప్రశ్నలకు భీష్ముడు ఇచ్చిన సమాధానమే విష? సహస్రనామానికి ఉపోద్ఘాతం మాఘ శుద్ధ అష్టమిన పరమపదించాడు?. మాఘ శుద్ధ అష్టమి నాడు భీష్మాచార్యుని ఆత్మ శ్రీకృష?నిలో లీనమైంది?. భీష్ముడు మోక్షం పొందిన తర్వాత వచ్చిన మాఘ శుద్ధ ఏకాదశిని "భీష్మ ఏకాదశి" మహాఫల ఏకాదశి", జయ ఏకాదశి" అనిఅంటారు. విష? సహస్రనామం ఎప్పుడు పఠించినా..విష? సహస్రనామం ఎప్పుడు పఠించినా పుణ్యం కలుగుతుంది. ముఖ్యంగా భీష్మ ఏకాదశినాడు గనుక విష? సహస్రనామం పారాయణం చేస్తే ఆఫలితం అనంతంగాఉంటుంది. అనుకున్న పనులు నిర్విఘ్నంగా నెరవేరుతాయి?. భోగభాగ్యాలు కలుగు తాయి?. సర్వపాపాలూ హరిస్తాయి?. పుణ్యగతులు లభిస్తాయి?. అంతేకాకుండా గ్రహదోషాలు, నక్షత్రదోషాలు ఉన్నవారు కూడా విష? సహస్రనామాన్ని ప్రతినిత్యం పారాయణం చేస్తే చాలు అన్నింటి నుంచి విముక్తి పొందడమే కాకుండా అన్నింటా విజయం సాధిస్తారని మన పురాణముల ద్వారా తెలుస్తుంది?...ఒకవేళ విష? సహస్రనామం గనుక పారాయణం చేయలేకపోతే కనీసం, శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే" అనే శ్లోకాన్ని మూడుసార్లు ఉచ్చరించిన ట్లయితే అంతే ఫలితం కలుగుతుంది అని వివరించాడు?. ఈ భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని విష? సహస్రనామం పారాయణం చేయండి. అవకాశం లేకపోతే. శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే"సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే"అనే శ్లోకాన్ని మూడుసార్లు భక్తిగా జపించండి

# ఎన్నటికీ వీడనిది రుణానుబంధం

మంత్రాలయం ఫిబ్రవరి 09 పల్లె వెలుగు ప్రతినిధి ))పువ్వు తొడిమనుండి విడిపోతుంది, పండు చెట్టునుండి రాలి పోతుంది, కానీ ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను విడిచిపెట్టరు అని మహాభారతం చెబుతోంది. పిల్లలపై తల్లిదండ్రులకున్న అనుబంధం ఎలాంటిదో కృష?ని ఎడబాటును భరించలేని యశోదానందుల హృదయావేదనను ఒక్కసారి తెలుసుకుంటే అర్థం అవుతుంది. శ్రీకృష?డు మధురకు వెళ్ళినప్పుడు ఆఎడబాటును సహించలేక తల్లి యశోద దుఃఖసాగరంలో మునిగి పోయింది. దుఃఖంతో కుమిలిపోతున్న యశోదను చూసి నందుడు కూడా కన్నయ్య లేకుండా మేము బ్రతకలేం అని కన్నీరు మున్నీరు కాసాగాడు. అలాగే శ్రీకృష?డు కూడా తల్లిదండ్రులను వదిలి మధురకు వచ్చినప్పుడు అవ్యక్తావేధనతోయశోదమ్మను తలచుకుంటూ ఉద్ధవునితో, ఉద్ధవా నాకన్నయ్య భోజనం చేస్తే గానీ నేను పచ్చి మంచినీళ్ళైనా ముట్టను" అని మొండి పట్టుదలతో కూర్చొనే నాతల్లి యశోదమ్మను నేను మరువ లేకున్నాను అని చెబుతూ కృష?డు విలపించ సాగాడు. కంసుని చెసాలనుండి దేవకీ వసుదేవులను విడిపించిన తరువాత బలరామకృష?లు వారికి పాదాభివందనాలు చేసి, వారి పట్ల కృతజ్ఞతా భావాన్ని ఇలా వ్యక్తపరిచారు.. మాకు నిన్నాళ్ళు లేదయ్యె మరియు వినుడు నిఖిల పురుషార్థ హేతువై నెగడుచున్న మేనికెవ్వార లాధ్యులు మీరు కారె ఆఎలీలీణం దీర్ప నూరేండ్లకైన జరుగదు. అమ్మా! నాన్నా! మేము ఇన్నాళ్ళూ మీ ప్రేమ ఆప్యాయతలను పొందే అదృష్టానికి అనోచుకోలేదు. ధర్మార్థ కామ మోక్షాలనే పురుషార్థాలు సాధించడానికి అవసరమైన ఈ దేహాన్ని ప్రసాదించిన వారు మీరు. అలాంటి దుర్లభమైన మానవదేహాన్ని ఇచ్చిన మీ ఎలీలీణం తీర్చడానికి మాకు నూరేళ్ళైనా సాధ్యం కాదు. బలరామకృష?లు పలికిన మాటలవల్ల తల్లితండ్రుల స్థానం ఎంతటి మహోన్నతం అయినదో మనం అర్థం చేసుకోవచ్చు. నిరంతరం తల్లిదండ్రులు మన చెంత ఉండడం వల్ల వారి విలువ ఏమిటో మనం గుర్తించ లేకపోతున్నాం. అందువల్ల వారిపట్ల నిర్లక్ష్య వైఖరినీ, నిర్దాక్షిణ్యాన్నీ చూపుతున్నాం. తల్లిదండ్రులే ఇలలో ప్రత్యక్ష దైవాలనీ, వారి ఎలీలీణం ఎన్ని జన్మలైనా తీర్చలేనిదనీ నిరూపించిన వినాయకుడు, శ్రీకృష?డి జీవితాలు మనకు ఆదర్శం కావాలి! సర్వం శ్రీకృషా?ర్పణమస్తు లోకా సమస్తా సుఖినోభవన్తు!



# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము నకు ఏర్పాట్లు పూర్తి.

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ**



కర్నూలు పల్లె వెలుగు...జిల్లా వ్యాప్తంగా 2025 ఫిబ్రవరి 10 వ తేదీన సోమవారం నిర్వహించబోవు 19 వ విడత జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమమునకు సంబందించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ %ల%. శాంతికళ ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలకోసం వైద్య మరియు ఆరోగ్య శాఖ , విద్యా శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ , ఇంటర్మీడియట్ విద్య, మునిసిపల్ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ , వికలాంగుల సంక్షేమ శాఖ ల సమన్వయం తొ ఈనెల 10 వ తారీఖున కర్నూలు జిల్లా వ్యాప్తంగా 6,42,391 మంది పిల్లలకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమములొ భాగంగా ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను మధ్యాహ్న భోజనానంతరం మింగించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియచేసారు. 1 %--% 5 సం %××% పిల్లలకు మరియు బడిబయటి పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలోను ,6-19 సం%××% పిల్లలకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు , కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలియచేసారు. ఆరోజు ఏదేని కారణం చేత మాత్రలు మింగని పిల్లలకు ఫిబ్రవరి 17 వ తారీఖున మాప్ అప్ రౌండ్ నందు అల్బెండజోల్ మాత్రలను ఇస్తారని తెలియచేసారు. నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత , పోషకాహార లోపం , ఆకలి మందగించట , నీరసం , కడుపునొప్పి , బరువు తగ్గటం ,వికారం లాంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని వారు తెలిపారు. నులిపురుగుల నివారణ కొరకు పిల్లలు గోళ్ళుచిన్నవిగా మరియు శుభ్రంగా ఉంచుకోవడం , బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండా మరుగుదొడ్డి ని ఉపయోగించడం , చేతులు శుభ్రత పాటించడం,శుభ్రమైన నీటిని త్రాగడం , పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం లాంటి జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు .

# నంద్యాల జిల్లాలో బీజేపి అభివృద్ధికి కృషి చేస్తా





**నంద్యాల జిల్లా బీజేపి అధ్యక్షులు అభిరుచి మధు.**

బేతంచెర్ల ఫిబ్రవరి 9 పల్లె వెలుగు నంద్యాల జిల్లా బీజేపి అధ్యక్షులు అభిరుచి మధు ఆదివారం డోన్ నియోజక వర్గ స్థాయి సమావేశం డోన్ లో జరుగు కార్యక్రమం నకు వెళుతున్న సందర్భంలో,బేతంచెర్ల మండలంలోజిల్లా భాద్యతలు చేపట్టిన తర్వాత బేతంచెర్ల మండలంనకు మొదటి సారిగా రావడం జరిగింది. బేతంచెర్ల పట్టణం పాత బస్ స్టాండ్ సెంటర్ నందు, బేతంచెర్ల మండల బీజేపి శ్రేణులతో కలిశారు. ఈ సందర్భంగా బీజేపి శ్రేణులు జిల్లా అధ్యక్షులు అభిరుచి మధుకు, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతా హ్వానం పలికారు. జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, బీజేపి శ్రేణులతో మాట్లాడుతూ, బీజేపి రాష్ట్ర అధిష్టానం తనకు ఇచ్చిన భాధ్యతలను, మరువకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం ప్రతి గ్రామంలో బీజేపి విస్తరణకు, కార్యకర్తల మనోభావాలను గుర్తించి, నాయకులతో, కార్యకర్తలతో కలిసి,భారతీయ జనతా పార్టి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల బీజేపి మండల అధ్యక్షులు ఆంజనేయులు,బీజేపి యువమోర్చా అధ్యక్షులు ధర్మారెడ్డి,బీజేపి సీనియర్ అడ్వకేట్ నందిపల్లె నారాయణ,మధు మోహన్ రెడ్డి, నారాయణ రెడ్డి, నాగ మోహన్ రెడ్డి, విశ్వనాదరెడ్డి,బాల రాజు, మధు, రామ్మోహన్, హరికృష? తదితర బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గౌరారం వాగు బ్రిడ్జికి ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి....



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు... మంగపేట న్యూస్: జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి బ్రిడ్జికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగపేట మండలంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల్లోకెళితే మండల కేంద్రం పద్మశాలి వాడకు చెందిన సురేష్ (37) ఏటూరునాగారం రామాలయం వీధికి చెందిన రేణుక అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరూ బేకరీలో పని చేసుకుంటూ కొంత కాలంగా అక్కడే జీవిస్తున్నారు. మద్యానికి బానిసైన సురేష్ పనులకు వెళ్లకుండా భార్యతో గొడవపడుతూ కాలం వెళ్లదీస్తూ నెల రోజుల క్రితం మంగపేటలోని తన అక్క నర్సమ్మ ఇంటికి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన సురేష్ ను అక్క, ఆమె పిల్లలు ఏటూరునాగారంలోని సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించి భార్యకు సమాచారం అందించారు. ఈ క్రమంలోనే ఆదివారం గౌరారం వాగు బ్రిడ్జికి సురేష్ ఉరివేసుకుని కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పల్లె వెలుగు

సోమవారం 10-02-2025

# పెరుగుతున్న మూర్ఛ వ్యాధి

## జాగ్రత్తలు తప్పనిసరిగాలి పాటించాలి

### అంతర్జాతీయ ఎపిలెప్సీ దినోత్సవం

### డా. చల్లెపల్లి బాబురావు

**కర్నూలు పల్లె వెలుగు .** చూడటానికి ఎంతో ఆరోగ్యకరంగా ఉంటూ ఉన్నట్లుండి క్రిందపడి స్ప ృహా కోల్పోయి కాళ్లు చేతులు కొట్టుకోవడం చూస్తాం దీనినే ఫిట్స్ అంటాం. ఇలా ఫిట్స్ రెండుసార్లు అంతకన్నా ఎక్కువసార్లు వస్తే దానిని ఏపిలెప్సీ అంటాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. మన భారతదేశంలో 1.2 కోట్ల ఇండియన్స్ మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. మూర్ఛ జబ్బు గురించి అవగాహన కల్పించడం కోసం ఇంటర్నేషనల్ సొసైటీ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండో సోమవారం రోజున ఇంటర్నేషనల్ ఎపిలెప్సి డే జరుపుకుంటారు.

**మూర్ఛ రోగం అనేది ఏ వయసు వారికి వస్తుంది?**

మూర్ఛ రోగం ఏ వయసు వారికైనా రావచ్చు. ఒక్కొక్క వయసులో ఒక్కొక్క కారణం ఉంటుంది. ఫిట్స్ కి గల కారణం ఏమిటి? పుట్టిన పిల్లల్లో డెలివరీ సమయంలో రక్త సరఫరా బ్రెయిన్ కి సరిగా అందకపోవడం వల్ల ఫిట్స్ రావచ్చు. మెదడు ఎదుగుదల సరిగా లేకపోవడం కూడా ఫిట్స్ కు గల కారణం కావచ్చు. కొంతమంది పిల్లల్లో జ్వరంతోపాటు ఫిట్స్ వస్తూ ఉంటాయి. కొన్ని జన్యుపరమైన కారణాలు కూడా ఫిట్స్ కి దారితీస్తాయి. మద్యం అతిగా తీసుకోవడం మరియు ఒక్కసారిగా మానేయడం వల్ల, మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కూడా ఫిట్స్ రావచ్చు రోడ్డు ప్రమాదంలో తలకు గాయం అవ్వటం, బ్రెయిన్ ట్యూమర్స్ కూడా ఫిట్స్ కి కారణం అవుతాయి.

**మూర్ఛలో రకాలు: సాధారణ మూర్ఛలు:**

ముందస్తు హెచ్చరిక లేకుండా అకస్మాత్తుగా వస్తుంది. స్ప ృహ కోల్పోవడం మరియు కాళ్లు చేతులు నియంత్రణ కోల్పోవడం చూస్తూ ఉంటాం. నోటి నుండి నురగ రావడం నియంత్రణ లేకుండా మల మరియు మూత్ర విసర్జనలు దుస్తులలోనే అవ్వటం, నాలుక కొరుక్కోవడం వంటివి చూస్తూ ఉంటాం. కొన్ని రకాల సాధారణ మూర్ఛలు శరీరంలో కొన్నిసార్లు జర్కులు రావడం (మయో క్లోనిక్ ఫిట్స్) కొన్నిసార్లు 10 నుండి 20 సెకండ్ల వరకు స్పందించకుండా ఉంటాము (అబ్సెన్స్ ఫిట్స్) అంటాం.

**ఫోకల్ మూర్ఛలు**: మెదడులో ఒక చిన్న ప్రాంతం నుండి అసాధారణ విద్యుత్ వల్ల ఇవి మొదలవుతాయి. ఈ రకం మూర్ఛల్లో ఫిట్స్ వచ్చేముందు పేషెంట్ కి ఒక రకమైన భయం రావడం కొంతమందిలో ఒక రకమైన అసాధారణ వాసనలు తెలియటం కళ్ళముందు రంగులైట్ల ద ృశ్యాలు కనిపించడం చూస్తాం. ఫిట్స్ మొదలయ్యాక స్పందించకుండా అవటం పెదవులు చప్పరిస్తూ ఉండటం ఉంటాయి.

**చికిత్స** ఫిట్స్ జబ్బు ని 70% మందిలో సరైన మందులను సరైన మోతాదులో వాడటం వల్ల నియంత్రణలోకి తీసుకురావచ్చు. 30% మందిలో రెండు రకాల మాత్రల కన్నా ఎక్కువ అవసరం అవుతాయి వారిని డ్రగ్ రెసిస్టెంట్ ఎపిలిప్సి అంటాము. ఈ డ్రగ్ రెసిస్టెన్స్ ఉన్నవారిలో ముఖ్యంగా ఫోకల్ ఫిట్స్ ఉన్నవారిలో వీడియో ఈసీజీ, మరియు బ్రెయిన్ ఇమేజింగ్ సహాయంతో ఫిట్స్ మొదలయ్యే ప్రాంతాన్ని మెదడులో గుర్తించి దానిని తొలగించవచ్చు. వాగస్ నర్వ్ స్టిములేషన్ (%ఎచీూ%) తో కూడా ఫిట్స్ ని నియంత్రణలోకి తీసుకురావచ్చు. కిటో జెనిక్ డైట్ వంటివి కూడా ఉపయోగపడతాయి.

**ఫిట్స్ వ్యాదు ఉన్నవారు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

1) క్రమం తప్పకుండా మందులు వాడాలి

2) రోజుకి 6 నుండి 8 గంటలు నిద్ర ఉండేలా చూసుకోవాలి

3) మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలి

4) మత్తుమందులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

5) పదేపదే ఫిట్స్ వచ్చేవాళ్లు డ్రైవింగ్, స్విమ్మింగ్ తప్పనిసరిగా ఆపడం మంచిది.

6) మూర్ఛ వ్యాధి ఉన్నవారు వారి జబ్బును గురించి



తెలియజేసే కార్డుని పెట్టుకుంటే మంచిది.

**ఫిట్స్ వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:** మూర్ఛ వచ్చినప్పుడు ఎవరైనా పడిపోతే వారికి గాయాలు కాకుండా చూడాలి. చుట్టుపక్కల ఉన్నవారు ప్రమాదకరమైన వస్తువులను తొలగించాలి. వాంతిని మింగకుండా ఉండేలా పక్కకు తిప్పి పడుకోబెట్టాలి. తల క్రింద కాస్త ఎత్తుగా ఉండేలా ఏదైనా పెట్టాలి. తగినంత గాలి ఆడేలా చూడాలి. బలవంతంగా నీళ్లు త్రాగించేందుకు ప్రయత్నం చేయకూడదు. చేతిలో తాళాలు పెట్టడం ఇనుప వస్తువులు మెడలో వేయటం నోట్లో స్పూన్లు పెట్టడం చేయకూడదు. అటువంటివారిని వెంటనే దగ్గరలో ఉన్న హాస్పటల్ కి తీసుకువెళ్లాలి.

## సంగమేశ్వరం దేవాలయం కోసం ఎవరు చందాలు చేసిన చర్యలు

**కొత్తపల్లి: పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరం దేవాలయం కోసం ఎవరు చందాలు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ ఈఓ రామలింగారెడ్డి ఆదివారం తెలిపారు. సప్తనది సమగేశ్వరాలయం పూర్తిగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా దేవాలయ అభివ ృద్ధి కోసం పాంప్లేట్లు ప్రింట్ చేసి చందాల కోసం వస్తే ప్రజలు అటువంటి వారిని నమ్మొద్దని వెల్లడించారు.ఏదైనా ఆలయాభివ ృద్ధికోసం పనులు చేయాలంటే దేవాదాయ శాఖ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, భక్తులు ఎవ్వరుకూడా ఇతర వ్యక్తులు చందాలకు వస్తే దేవాదాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని వెల్లడించారు.

## మునిసిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేషన్ శిక్షణ కోసం ముస్సోరి వెళ్లిన కమిషనర్ ఎన్.మౌర్య

### ఇన్చార్జ్ కమిషనర్ గా చరణ్ తేజ్ రెడ్డి



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** ఈ నెల 10 నుండి 14 వ తేదీ వరకు ఉత్తరాఖండ్ లోని ముస్సోరి లో జరగనున్న మునిసిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ సర్వీస్ ట్రైనింగ్ కొరకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం వెళ్ళారు. ఈ ఐదు రోజుల పాటు కార్యాలయ కార్యక్రమాలకు అంతరాయం లేకుండా అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి కి ఇంచార్జీ బాధ్యతలను అప్పగించారు. ఈనెల 10 నుండి 14 వ తేదీ వరకు ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో మునిసిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ సివిల్ సర్వెంట్స్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ తరపున తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషన్ ఎన్.మౌర్య ఆదివారం ముస్సోరి బయలుదేరి వెళ్లారు.



## వైభవంగా స్వర్ణరథోత్సవం



**శ్రీశైలం ఫిబ్రవరి 9పల్లె వెలుగు .)**ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు స్వర?రథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర?రథోత్సవం జరిపించబడింది. ఈ స్వర?రథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర?రథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బ ృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు



చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన), గిరిజన చెంచు న ృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాటి స్వర?రథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ ఈ. చంద్రశేఖరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.





## పుస్తకం అందరికీ మంచి నేస్తం.



**బనగానపల్లె పిబ్రవరి 9 పల్లె వెలుగు** మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో పుస్తకం విశిష్టత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ పుస్తకం అందరికీ మంచి నేస్తమని పుస్తకం అమ్మలా లాలిస్తుందని నాన్నల అక్కున చేర్చుంటుందని స్నేహితుల తోడు ఉంటుందని అందుకే పుస్తకం అందరికీ మంచి నేస్తం మని, అటువంటి పుస్తకాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలని మీ పుట్టినరోజులకు మీ పెళ్లి రోజులకు మీ పెద్దల జ్ఞాపకార్థం పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పుస్తకాలను ప్రోత్సహించాలని అదేవిదంగా ఒకటో తరగతి నుంచి పీజీ వరకు పుస్తకం యొక్క విశిష్టతను గురించి పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలకు బ్రహ్మానందచారి జ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పలుకురు సుధాకర్ గౌడ్ భాష శ్రీనివాసులు రఫీ మరియు పుస్తక ప్రియులు పాల్గొన్నారు అనంతరం పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు

## కేశఖండనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లె ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** బనగానపల్లె మండలం పసుపల గ్రామానికి చెందిన గోనవరం వెంకటేష్ కుమారుడు మన్విత్ క్రిష? కేశఖండన కార్యక్రమము మద్దిలేటి స్వామి క్షేత్ర సన్నిధిలో జరిగింది. మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వైసీపీకి చెందిన మండల నాయకులు కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు



## ఆత్మకూరులో ఎం జె పి, బి సి గురుకుల పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవిత



**నెల్లూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9పల్లె వెలుగు** నెల్లూరు జిల్లా, ఆత్మకూరు పట్టణం పట్టణంలో ఎం జె పి బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సహచర మంత్రులు, ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ బీసీ జనార్దన్ రెడ్డి , ఎన్ ఎండీ ఫరూఖ్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ కలిసి ప్రారంభించారు అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన మంత్రి, గురుకుల పాఠశాల విద్యార్థుల తో కలిసి మంత్రులందరూ మధ్యాహ్న భోజనం చేశారు





# కొలను చెరువు మట్టి తవ్వకాలపై అన్ని చట్టపరమైన అనుమతులు ఉన్నాయి

## రుద్రవరం మండలం టిడిపి నాయకులు వెల్లడి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలోని కొలను చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్టు వచ్చిన వార్తలపై రుద్రవరం మండల టీడీపీ కన్వీనర్, మాజీ జడ్పిటిసి సభ్యుడు లింగం రంగనాయకులు, మండల టీడీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆళ్లగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కోటకొండ గ్రామంలోని కొలను చెరువులో మట్టి తవ్వకాలకు సంబంధించి అన్ని చట్టపరమైన అనుమతులు ఉన్నాయన్నారు. కొలను చెరువు చాలా ఏళ్లుగా పడిపోవడంతో అందులోని మట్టి తవ్వి చెరువును కాపాడాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకుని వెళ్లడంతో కలెక్టర్ మట్టి తవ్వకాలపై అనుమతి ఇవ్వడంతో చెరువులోని మట్టిని నంద్యాల పరిధిలో జరుగుతున్న సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ రైల్వే ట్రాక్ పనులకు ట్రిప్పర్ల ద్వారా తరలిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో ప్రభుత్వపరమైన కార్యకలాపాలకే ఈ మట్టిని వినియోగిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. తప్పుడు కథనాలు రాస్తున్న ఒక దినపత్రిక పై లీగల్ గా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. మట్టి తరలింపుకు సంబంధించిన అన్ని పత్రాలను వారు మీడియా ముందు ఉంచారు. మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే నిరూపించి వార్తలు రాయాలన్నారు. గడచిన వైసీపీ ప్రభుత్వంలో రుద్రవరం మండలానికి సంబంధించిన వైసీపీ నేతలు వేలాది ట్రిప్పులు మట్టిని తోలి అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించిన విషయం అప్పుడు దినపత్రికకు తెలియదా అంటూ వారు ప్రశ్నించారు. కేవలం టీడీపీ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నంలోనే ఈ కథనాలు రాస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి రుద్రవరం మండల కన్వీనర్ లింగం రంగనాయకులు మాజీ




ఎంపీపీ పోలా గురుమూర్తి పేరూరు రామనాథరెడ్డి తుపల్లె యువరాజు నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు పల్లె వెలుగు .** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ ద ృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ కోరారు.



# పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం



**నందికొట్కూర్ ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** ఇల్లు లేని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ, 5 లక్షలు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, సిపిఎం నాయకులు పి , పక్కిరి సాహెబ్, టి గోపాలక ృష? డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని 8, వ వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న కార్యక్రమంలో భాగంగా ఇల్లు లేని నిరుపేదల ఇంటికి వెళ్లి అర్జీలను స్వీకరించే కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు పట్టణాలలో రెండు సెట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లుస్థలము ఇస్తామని వాగ్దానం చేశారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎస్ షబ్బీర్, డి గోకారి, శేషు నాయుడు,పద్మావతమ్మ,ఫర్హాన్,ఖాజాబీ,రాజేశ్వరి,పాపులమ్మ,నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కి భారీ షాక్ 37 వ వార్డ్ కార్పొరేటర్ గౌరు దంపతుల సమక్షం లో టీడీపీ లో చేరిక



**కర్నూలు పల్లె వెలుగు .**కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖా వైసీపీ పార్టీ నీ వీడి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి సమక్షం లో మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు .కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖా నీ గౌరు దంపతులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధార%శీ%గా ఆహ్వానించి,శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి ,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ ,కార్పొరేటర్ కే పరమేష్ ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శివయ్యను దర్శించుకొనేందుకు బయలు దేరిన శివస్వాములు

**కొత్తపల్లి:పల్లె వెలుగు** కుంభమేళలో శివయ్యను దర్శించుకొనేందుకు మండల కేంద్రంలోని శివమాలాధరణ స్వాములు ఆదివారం బయలుదేరి వెల్లారు. 16 మంది శివస్వాములు కుంభమేళకు వెల్లారు. శివుడికి ప్రీతికరమైన రోజులలో కుంభలమేళ రావడం, ఈ సమయంలో స్వామి వారిని దర్శించుకొనేందుకు అవకాశం కలగడం పూర్వజన్మ శుక ృతంగా భావిస్తున్నట్లు శివస్వాములు తెలిపారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి సమష్టి కృషి చేయాలి

## దేవరపల్లి గ్రామ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు



**ఏలూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ విజయానికి సమష్టి కృషి చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు.రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి తమ ఓటును పేరాబత్తుల రాజశేఖర్ కు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సత్యానందరావు కోరారు.పట్టభద్రుల సమస్యలపై రాజశేఖర్ పోరాడతారని కావునా ఆయనను శాసనమండలికి పంపించాలని సత్యానందరావు పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తను చనిపోతూ ఐదుగురికి ప్రాణం పోసిన డాక్టర్ భూమిక

**హైదరాబాద్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** రంగారెడ్డి – హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో హౌజ్ సర్జన్‌గా పని చేస్తున్న భూమిక తన స్నేహితుడు యశ్వంత్‌తో కలిసి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం రోడ్డు ప్రమాదంలో వైద్యుడు యశ్వంత్ మ ృతి చెందగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన వైద్యురాలు భూమిక భూమిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కాగా.. తన అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు గుండె, లీవర్, ఐస్, కిడ్నీన్స్ దానం చేసిన తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయిన తల్లిదండ్రులు, బంధువులు అవయవ దానం చేసిన భూమిక మ ృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించిన ఆసుపత్రి సిబ్బంది నలుగురికి ప్రాణాలు పోసిన భూమిక.. అమర్ హై అంటూ నినాదాలు చేసి కన్నీరు పెట్టుకున్న ఆసుపత్రి సిబ్బంది, కుటుంబసభ్యులు.

# నూతన గ ృహ ప్రవేశం కు హాజరైన మాజీ మంత్రి బుగ్గన తనయుడు.

**బేతంచెర్ల ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణానికి సమీపంలో రాధా స్వామి నగర్ లో ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రేమ స్వరూప్, నూతన గ ృహప్రవేశం కార్యక్రమం జరిగింది.ఈ గ ృహప్రవేశం కార్యక్రమానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి,బుగ్గన మణిరెడ్డి,హాజరయ్యారు. కార్యక్రమంలో టౌన్ కన్వీన పిట్టల జాకీర్ హుస్సేన్, పిక్కిలి మనోహర్ నాయుడు, పిఏ. తిమ్మయ్య, బ్రహ్మనాయుడు తదితరులు గ ృహ ప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్నారు



# వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ పై ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేసిన వాల్మీకి సంఘం నేతలు.



**నందికొట్కూర్ ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** గత కొన్ని సంవత్సరాలుగా వాల్మీకి ప్రజలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రతిపాదనపై వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని, కానీ నేటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వాల్మీకి సామాజిక ప్రజల ఆవేదనను అర్థం చేసుకోని వాల్మీకులను ఎస్టిలో పునరుద్ధరించాలని వాల్మీకి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ పై వినతిపత్రం అందజేసినట్లు వాల్మీకి సంఘం నేత గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వాల్మీక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించామని, సమస్యల పరిష్కారానికి మరియు ఎస్టిలో వాల్మీకులను పునరుద్ధరణకై చొరవ తీసుకొని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాల్మీకులను ఎస్టిలో పునరుద్ధరణకై ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడంలో సహకారం ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ పెద్దలు నాయకులు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు చారిత్రాత్మకమైన మలుపు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** అనపర్తి శాసనసభ్యులు కార్యాలయంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించిన సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామక ృషా?రెడ్డి ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, హర్షం వ్యక్తం చేశారు .నల్లమిల్లి రామక ృషా?రెడ్డి ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశాభివ ృద్ధికి మోడీ అహర్నిశలు పనిచేస్తున్నారని అందుకు నిదర్శనం నిన్న జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయ డంకా మ్రోగించిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో,అనపర్తి నియోజకవర్గం ఏ ఎన్ డి ఏ నాయకులు, , సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థుల సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం.

## డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు.

**నందికొట్కూరు ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** నందికొట్కూరు పట్టణంలో ని బిసి బాలుర వసతి గ ృహమును ఆదివారం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మంటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ వార్డెన్ మహేష్ తో కలిసి హాస్టల్ పరిసర ప్రాంతాలను మరియు భోజన గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు భోజనం చేశారు. విద్యార్థులతో సమావేశమై హాస్టల్ నందు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి క ృషి చేస్తానని విద్యార్థులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని హాస్టల్ వార్డెన్ కు ఆయన సూచించారు.



# సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 2,279 మంది విద్యార్థులు






**-పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర?త సాధించండి**
**-ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి**
**-సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . పల్లె వెలుగు ):సంక్షేమ వసతి గృహాలలో వుంటూ పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 2,279 విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను అందజేస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్ బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, స్కేల్ తదితర మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర?త సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ఉద్బోధించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 2,279 విద్యార్థినీ విద్యార్థులందరూ మంచి ఉత్తీర?త సాధించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర?తతో పాసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.





# యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది





**- అట్టహాసంగా ప్రారంభమైన ఒకటవ రాష్ట్రస్థాయి యోగా ప్రీమియర్ లీగ్**
**- జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి.**

కర్నూలు పల్లె వెలుగు ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే సంపూర? ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి లు అన్నారు.ఆదివారం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పెద్దపాడు లోని వేదాన్ని పాఠశాల నందు ఒకటవ రాష్ట్ర స్థాయి యోగ ప్రీమియర్ లీగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందరరేగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా సాధన కోసం ప్రత్యేకంగా తరగతులను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చర్వతో ప్రపంచ వ్యాప్తంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రపంచానికి ఆరోగ్య సంపదను అందిస్తున్నామని అన్నారు. అనంతరం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 13 సంవత్సరాల నుంచి యోగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వందమందికి పైగా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణిస్తున్నారని అన్నారు.ఈనెల 13 నుంచి 16 వరకు కేరళలో జరగబోయే 49వ జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.కల్లూరు ఏం.ఈ.ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను యోగ సాధన వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చదువుతోపాటు యోగాలో సాధన చేయిస్తే క్రమశిక్షణతో పాటు సంపూర? ఆరోగ్యం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వేదాన్ని పాఠశాల కి రెస్పాండెంట్ పరమేష్, అనంతపూర్ జిల్లా యోగ సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జాతీయ యోగ సంఘం టెక్నికల్ అఫీషియల్స్ డాక్టర్ ముంతాజ్ బేగం,విజయ్ కుమార్,ఈశ్వర్ నాయుడు,జిల్లా సంఘం ప్రతినిధులు ఫయాజ్,పద్మలత, పోటీల నిర్వాహక అధ్యక్షుడు విద్యాసాగర్, వివిధ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు





**ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి**

మహానంది (ఫిబ్రవరి 09):-పల్లె వెలుగు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తెల్లవారుజామున మహానంది మండలంలోని బుక్కాపురం,తిమ్మాపురం గ్రామాల్లో స్పెషల్ పార్టీ పోలీసులు,మహానంది పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్సర్చ్ కార్యక్రమం నిర్వహించారు.పలు అనుమానితుల ఇళ్లల్లో,షాపులలో సోదాలు నిర్వహించారు.ఈ సందరరేగా ఎస్సై మాట్లాడుతూ.. బుక్కాపురం గ్రామంలోని హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ షాపులో చాకలి రవి అనే వ్యక్తి వద్ద నుండి 18 మద్యం బాటిళ్లు,తిమ్మాపురం గ్రామంలోని అచ్చయ్య అనే వ్యక్తి వద్ద 11 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారన్నారు.వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మరికొంతమందిపై బెండవర్ కేసులు నమోదు చేశామన్నారు.నేరాల నియంత్రణకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో యువత నాటు సారా, మద్యం, వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు.

# రేపు శ్రీశైలానికి మంత్రుల బృందం రాక



పల్లె వెలుగు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించేందుకు మంత్రుల బృందం సోమవారం మధ్యాహ్నం శ్రీశైలం రానుంది. మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, అనిత, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి ఆయా ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. వీరితో పాటు ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి పాల్గొంటారు. భక్తుల సౌకర్యాలు, సీఎం పర్యటనపై వారు చర్చించనున్నారు.

# రైతు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారి కె.మహేష్**

కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని ప్రతి రైతు రైతు విశిష్ట సంఖ్యకోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.మహేష్ ఆదివారం తెలిపారు. గ్రామీణ పరిధిలోని రైతులందరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పొందేందుకు ఒక్కో రైతుకు ఒక్కో నెంబర్ రైతువిశిష్ట సంఖ్య ఇవ్వనున్నాయన్నారు.ఈ నెంబర్ పొందేందుకు రైతులు సంబంధిత రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలని చెప్పారు. ఈ నెంబర్కు రిజిస్ట్రేషన్ చేసుకుంటే రైతుభరోసా(అన్నదాత సుఖీభవ), పీఎం కిసాన్. ఈ పంటనమోదు, పంట ఇన్సూరెన్స్, ఇతర పథకాలు వర్తిస్తాయని చెప్పారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకొనేందుకు ప్రతి రైతు పొలంపాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం అయిన ఫోన్ నెంబర్ తో సంబంధిత రైతుసేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని వెల్లడించారు. ఈనెల 20వ తేదిలోపు ప్రతి రైతు ఈనెంబర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

# మృతి చెందిన ఎంపీటీసీ పిల్లి రామకృష్ణ సహృదయుడు

**పిల్లి రామకృష్ణకు పార్టీలకు అతీతంగా నివాళులు**

ఏలూరు ప్రతినిధి ఫిబ్రవరి 9 పల్లె వెలుగు పెదవేగి మండలం అంకన్న గూడెం ఎంపీటీసీ పిల్లి రామకృష? గత నెల జనవరి 31వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందరరేగా అంకన్న గూడెంలో బంధువులు మిత్రులు, రాజకీయ నాయకులు వైకాపా కార్యకర్తలు తదితరులు భారీగా తరలివచ్చి జ్ఞాపకార్థ ఆదరణ కూడికలో పాల్గొన్నారు. ఎంపీటీసీ పిల్లి రామ్మకృష? చిన్న వయసులో మృతి చెందడం పార్టీకే కాక పార్టీలకతీతంగా పలువురు, మంచి రాజకీయ నాయకుని స్నేహశీలి ని మిత్రుని కోల్పోయామని కన్నీరయ్యారు.మృతుడు రామకృష? కుటుంబ సభ్యులందరినీ ఓదార్చారు ,పిల్లి రామకృష? చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందరరేగా భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.




# గ్రామాల్లో వైసీపీ నాయకులు కార్యకర్తల కు అండగా ఉంటాం.

**మాజీ మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి.**



బేతంచెర్ల ఫిబ్రవరి 9 పల్లె వెలుగు బేతంచెర్ల మండలం లోని గ్రామాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మర్రికుంట గ్రామంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి, బుగ్గన అర్జున్ రెడ్డి పర్యటించారు.ఎం.పెండేకల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ దారం వెంకటరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చినా,తమ దృష్టికి తీసుకురావాలని,రానున్న రోజుల్లో మీ అందరి ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గన మనుమోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష?, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, పరమేశ్వరయ్య, చిన్న ఎద్దులన్న, వైఎస్ఆర్సిపి నాయకులు మర్రికుంట మురళీధర్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు,మహేంద్ర నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున, నాగిరెడ్డి, ఎం వెంకటేశ్వర్ రెడ్డి, కె సుధాకర్ రెడ్డి, జె సుధాకర్ రెడ్డి, దారం నాగేశ్వర రెడ్డి, దారం రామేశ్వర రెడ్డి, డి బాలస్వామి, పి గోపాల్, పి తిమ్మయ్య, బి వెంకటేశ్వర్లు, బి రమేష్, డి యర్రమల మరియు మర్రికుంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి





**- కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకో వెళ్లాలి**

**- కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం**

**- ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీ లు అమలు చేసినం**

**- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 9( పల్లె వెలుగు)** గోవిందారావుపేట మండల కేంద్రంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ఈ సందరరేగా మాట్లాడుతూ** కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని నాయకుల కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసినం

2ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా

బిసి కమీషన్ ఏర్పాటు

కులగణన చేపట్టినం

రైతు కమీషన్ ఏర్పాటు

విద్యా కమీషన్ ఏర్పాటు

వైశ్య కార్పొరేషన్

రైతు కూలీలకు రైతు భరోసా

సన్న వడ్లకు 500 బోనస్

సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము. గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశాము.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర?యం తీసుకున్నాము. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.ప్రతి నియోజకవర్గంలో అభివ ృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర?యం తీసుకున్నాము.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర?యం తీసుకున్నాము.అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర?యం తీసుకున్నాము.ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము అని ఇలా అనేక పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకుపోవాలని మంత్రి గారు అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి

**మహానంది ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి,సత్ప్రవర్తనతో జీవించాలని మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఆది వారం మహానంది పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్ఐ మాట్లాడుతూ..ఎవరైనా గొడవలు గాని అల్లర్లు స ృష్టించడానికి ప్రయత్నాలు చేస్తే,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనవసర గొడవలకు,వివాదాలకు దూరంగా ఉంటూ,సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని రౌడీ షీటర్లకు సూచించారు.

## ప్రమాద వశాత్తు ఆర్ బుక్కాపురంలో గడ్డి వాము దగ్ధం.



**బేతంచెర్ల ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్. బుక్కాపురం గ్రామ రైతు మాకాశి వెంకటరాముడు గడ్డి వాము ప్రమాద వశాత్తు నిప్పు అంటుకొని కాలిపోయింది. గ్రామ ప్రజలు గమనించి మంటలను ఆర్పుటకు ఎంతగా ప్రయత్నం చేసిన నూ,మంటలు అదుపులోకీ రాలేదు. పశువుల మేత కాలి పోయి బూడిద అయ్యింది. రైతు మాకాశి వెంకట రాముడుకు సుమారు ఒక లక్ష రూపాయాల మేర నష్టం వాటిల్లింది. ఈ పేద రైతు వెంకట రాముడు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## మృత్యువుతో 24 రోజులుగా పోరాడి ఓడిన గౌసుద్ధీన్



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు**

మంగపేట న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సయ్యద్ గౌసుద్ధీన్ (23) అనే ఆటో డ్రైవర్ హైద్రాబాద్ నిమ్స్ లో వైద్యం పొందుతూ ఆదివారం మ ృతి చెందాడు. దాంతో మండలంలోని కమలాపురం ఎస్సీ కాలనీలో విషాదం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 16న రాత్రి కమలాపురం నుండి రైతులకు చెందిన మిర్చిని తన టాటా ఏస్ ఆటోలో హుజురాబాద్ మార్కెట్ కు తరలిస్తున్న క్రమంలో ఆగివున్న లారీని వెనుక నుండి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి నుజ్జు నుజ్జు కాగా తలకు శరీరానికి తీవ్రంగా గాయాలయ్యాయి. గాయపడ్డ గౌసుద్దీన్ ను వరంగల్ ఎంజీఎంకు, తరలించి అక్కడ నుండి హైద్రాబాద్ నిమ్స్ కు తరలించి 22 రోజులుగా వైద్యం అందిస్తుండగా మ ృతి చెందినట్లు తెలిపారు.

## జిల్లాలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9, పల్లె వెలుగు** ఫిబ్రవరి 10వ తేదీన ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్ కోడ్ ఉన్నందున తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని పశ్చిమ గోదావరి జిల్లా, జిల్లా నిషేధ %ఁ% ఎక్సైజ్ అధికారి / లైసెన్సింగ్ అథారిటీ డాక్టర్ ఆర్.ఎస్.కుమారేశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం కలెక్టరేట్‌లోని "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ హాల్( పి జి ఆర్ ఎస్) ఈనెల 10.న ఉదయం 10:00 గంటలకు నిర్వహించవలసిన లాట్ల డ్రా తత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది అన్నారు. ఈ విషయం అందరూ అభ్యర్థులు గమనించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజ్ఞప్తి చేసారు. లాటరీ ప్రక్రియకు సంబంధించి తదుపరి షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే: బండి సంజయ్

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని... ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు. వివిధ స్కాముల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

# మేడారంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి





**- మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- స్నాన ఘట్టాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన మంత్రి సీతక్క**

**- వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 9పల్లె వెలుగు** తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల ను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మినీ మేడారం జాతర సందరరేగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించిన మంత్రి అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులతో సమావేశమైనారు అనంతరం మాట్లాడుతూ ఈ నెల 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందరరేగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని డభారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందరరేగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని మంత్రి సీతక్క సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు పూజారులు తదితరులు పాల్గొన్నారు



## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందన

మావోయిస్టులకు ఇవాళ అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మ ృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు.




## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బుడ్డాకు ఆహ్వానం



**మహానంది ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆయన నివాసంలో కలిసి మహానందీశ్వర స్వామివార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేసారు.అనంతరం వేద పండితులు,అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహానంది తహశీల్దార్ రమాదేవి,ఆలయ ఏఈవో మధు,ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున్ శర్మ,వేద పండితులు రవిశంకర్ అవధాని,కొమ్మద్ది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి:.

**ములుగు జిల్లా కన్వీనర్. ఎండి అంజాద్ పాషా పిలుపు.**




**ములుగు. జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 పల్లె వెలుగు** ములుగు జిల్లాలోని రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకపోవడం కోసం. రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరుగు మహాసభలలో ములుగు జిల్లాలోని రైతాంగ ప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ములుగు జిల్లా రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశం పద్మ గారు హాజరవుతున్నారు అన్నారు. ములుగు జిల్లాలోని రైతుల అభివ ృద్ధి కొరకు రైతాంగ సమస్య లు సాగునీరు భూపట్టాలు గిట్టుబాటు ధర నాణ్యమైన విత్తనాల కోసం ప్రభుత్వం నిరంతరం క ృషి చేయాలని అన్నారు.